



# కెరటం న్యూస్

( సామాన్యుడి ఆయుధం )






Published from.. Hyderabad, Khammam, Warangal, Nalgonda

సంపుటి : 04 సంచిక : 264 | సోమవారం 20- అక్టోబర్ 2025 | ఎడిటర్ : వనం నాగయ్య | పేజీలు : 4 | ఫోన్ : 9441877695

# జూబ్లీహిల్స్ లో మనపై కుట్ర జరుగుతోంది

## రేవంత్ రెడ్డి సెన్సేషనల్ కామెంట్స్




- బీసీ రిజర్వేషన్లు అడ్డుకున్నవారు ఎవరు?
- తెలంగాణ అభివృద్ధి కోసం కుట్రలను తిప్పికొడదాం
- "మతతత్వవాదులు బ్రిటీషర్ల కంటే ప్రమాదకరం"
- బీఆర్ఎస్ బి టీమ్గా బీజేపీ!
- 21 ఏళ్లకే ఎమ్మెల్యే పోటీకి అవకాశం
- "రాహుల్ గాంధీ స్ఫూర్తితో ముందుకు"

**న్యూస్ డెస్క్, 19 అక్టోబర్ (కెరటం న్యూస్):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్, బీజేపీలు చీకటి ఒప్పందాలతో కాంగ్రెస్ పార్టీపై కుట్రలు చేస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికల్లో 37 శాతం ఓట్లు సాధించిన బీఆర్ఎస్ ఆ తర్వాత నాలుగు నెలలకు జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో 15 శాతానికి పడిపోయిందని 22 శాతం బీఆర్ఎస్ ఓట్లు ఎవరికి చేరాయి? ఎవరెవరి మధ్యలో అవగాహన ఉంది? ఎవరు ఎవరిని బలపరుస్తున్నారో అర్థం చేసుకోవాలన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కూడా ఇదే తతంగాన్ని కొనసాగించాలని ఈ రెండు పార్టీలు కుట్ర చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ రెండు పార్టీల మధ్య చీకటి ఒప్పందాలు ఉన్నాయని, బీసీలకు రిజర్వేషన్లు రాకపోవడానికి కూడా కారణం ఈ రెండు పార్టీలేనని ధ్వజమెత్తారు. ఈ కుట్రలన్నింటిని దృష్టిలో పెట్టుకుని తెలంగాణను అభివృద్ధి వైపు నడిపిద్దాం అని పిలుపునిచ్చారు. ఇవాళ చార్మినార్? వద్ద నిర్వహించిన రాజీవ్ గాంధీ సద్భావన యాత్ర సంస్మరణ దినోత్సవంలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన రేవంత్ రెడ్డి జరగబోయే ఎన్నికల్లో చీలిక తీసుకురావాలని కుట్రలు జరుగుతున్నాయని ఈ కుట్రలు, కుతంత్రాలను తిప్పికొట్టాలన్నారు. బీజేపీకి బీఆర్ఎస్ బీ టీమ్ గా మారిందని ఆరోపించారు. మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబ్ నగర్, చేవెళ్ల, సికింద్రాబాద్, మెదక్, మల్కాజిగిరి, కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్ ఈ ఎనిమిది స్థానాల్లో బీఆర్ఎస్ ఓట్లు బీజేపీకి పడ్డాయని ఆరోపించారు.

**21 ఏళ్లకే ఎమ్మెల్యేగా పోటీకి రెజల్యూషన్ తీసుకువస్తాం:**

దేశ భవిష్యత్తును యువతే నిర్ణయించాలని రాజీవ్ గాంధీ ఓటు హక్కు వయసును 18 ఏళ్లకు తగ్గించారు. ఇప్పుడు అదే స్ఫూర్తితో చట్టసభలకు పోటీ చేసే వయసును కూడా 21 ఏళ్లకు తగ్గించాల్సిన అవసరం ఉందని రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. అందుకే ఎమ్మెల్యేగా పోటీచేసే అర్హత వయసును 21 ఏళ్లకు తగ్గిస్తూ త్వరలో తెలంగాణలో రెజల్యూషన్ తీసుకువస్తామని చెప్పారు. ఈ విషయంలో పార్లమెంటులో చట్టసవరణ చేస్తే రాజకీయాల్లో యువత మరింత క్రియాశీలకంగా మారుతుందని చెప్పారు.

**మతతత్వవాదులు బ్రిటిషర్ల కంటే ప్రమాదకరం:**

గాంధీ కుటుంబం దేశంలో శాంతి, సామరస్యత కాపాడుతోందని, మూడు తరాలుగా గాంధీ కుటుంబం దేశం కోసం పని చేస్తుందని రేవంత్ రెడ్డి అన్నారు. దివంగత ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ గొప్పతనం గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గాంధీని హత్య చేసిన మతతత్వవాదులు బ్రిటిషర్ల కంటే ప్రమాదకరం అని హాట్ కామెంట్స్ చేశారు. దేశాన్ని విచ్ఛిన్నం చేయాలని కొన్ని శక్తులు ప్రయత్నాలు చేస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర నిర్వహించారని అన్నారు. రాహుల్ గాంధీని స్ఫూర్తిగా తీసుకుని ఎస్సీ వర్గీకరణతో పాటు కులగణన చేశామన్నారు. సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలంతా రాజీవ్ గాంధీ స్ఫూర్తి కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రాజీవ్ సద్భావన అవార్డును సల్మాన్ ఖుర్షీద్?కు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ రెడ్డి, వీహెచ్, ఏఐసీసీ నేత సల్మాన్ ఖుర్షీద్ తదితరులు పాల్గొన్నారు.

# 'మద్యం' దరఖాస్తులు గడువు పొడిగింపు..

- బీసీ బంద్ ఎఫెక్ట్
- వైన్ షాప్ టెండర్ల గడువు 23 వరకు పెంపు
- అక్టోబర్ 27న లక్కీ డ్రా



# వ్యవసాయం దండగ కాదు..

## పండగ చేయాలి

- శిల్పకళావేదికలో సర్వేయర్లకు సర్టిఫికెట్లు, లైసెన్సులు అందజేత
- "మాకు ప్రత్యేక సైన్యం లేదు.. మీరే మా సైన్యం" : సీఎం వ్యాఖ్యలు
- ధరణి చట్టంపై సీఎం రేవంత్ తీవ్ర వ్యాఖ్యలు
- రైతు లాభపడితేనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం



**న్యూస్ డెస్క్, 19 అక్టోబర్ (కెరటం న్యూస్):** రాష్ట్రంలో వ్యవసాయ రంగం అభివృద్ధి చెందాలంటే రైతులు లాభపడే విధంగా పాలన సాగాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఆదివారం శిల్పకళావేదికలో శిక్షణ పొందిన సర్వేయర్లకు సర్టిఫికెట్లు, లైసెన్సులు అందజేసిన అనంతరం ఆయన ప్రసంగించారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. వ్యవసాయం దండగ కాదు.. పండగ కావాలన్నారు. రైతు లాభపడాలి.. రైతుకు అన్యాయం చేస్తే అది మన కుటుంబ సభ్యుడికి అన్యాయం చేసినట్టే అవుతుంది అని అన్నారు.

# కానిస్టేబుల్ హత్య కేసు

## నిందితుడు రియాజ్ అరెస్ట్




**న్యూస్ డెస్క్, 19 అక్టోబర్ (కెరటం న్యూస్):** నిజామాబాద్ జిల్లాలో కానిస్టేబుల్గా విధులు నిర్వహిస్తున్న ప్రమోద్ హత్య కు గురైన ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం గా మారిన విషయం తెలిసిందే. వాహనాల దొంగతనాలు, చైన్ స్నాచింగ్ నేరాలకు పాల్పడుతున్న షేక్ రియాజ్ఆ చూకీ సమాచారం లభించిన వెంటనే అతడిని పట్టుకుని పోలీస్‌స్టేషన్‌కు తీసుకొస్తున్న కానిస్టేబుల్ ప్రమోద్‌ను నిందితుడు కత్తితో పొడిచి పరారయ్యాడు. ఈ ఘటనపై స్పందించిన డీజీపీ శివధర్‌రెడ్డి సీరియస్ అయ్యారు.

# మెట్రోలో బుల్లెట్ కలకలం..

## మైనర్ బాలుడి బ్యాగ్ ఓపెన్ చేసి చూడగా!?



**న్యూస్ డెస్క్, 19 అక్టోబర్ (కెరటం న్యూస్):** మెట్రోలో ప్రయాణించే మైనర్ బాలుడి బ్యాగులో బుల్లెట్ లభ్యమైన సంఘటన కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. మూసాపేట్ మెట్రో రైల్వే స్టేషన్ సిబ్బంది ప్రయాణికులను తనిఖీ చేస్తుండగా ఓ మైనర్ బాలుడి బ్యాగ్ లో తుపాకీ లో ఉపయోగించే ఒక బుల్లెట్ లభ్యమయింది. దీంతో మెట్రో రైల్ సిబ్బంది కూకట్‌పల్లి పోలీసులకు సమాచారం అందించారు.

# యాదవ సోదరులకు మరిన్ని రాజకీయ అవకాశాలు కల్పిస్తాం

## సదర్ సమ్మేళనంలో సీఎం



# కులాంతర వివాహం చేసుకుందని

## నిండు గర్భిణిని చంపిన మామ



**న్యూస్ డెస్క్, 19 అక్టోబర్ (కెరటం న్యూస్):** తన కుమారుడిని కులాంతర వివాహం చేసుకున్నదన్న కోపంలో ఓ వ్యక్తి నిండు గర్భిణి(తన కోడలు)ని గొడ్డలితో నరికి చంపాడు. ఈ అమానవీయ ఘటన కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా దహెగాం మండలం గెర్రెలో శనివారం జరిగింది. గెర్రె గ్రామానికి చెందిన శివార్ల శేఖర్ (బీసీ) అదే గ్రామానికి చెందిన తలండి శ్రావణి (ఎస్టీ)(21)ని ఏడాది క్రితం మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలోని ఓ ఆలయంలో ప్రేమ పెండ్లి చేసుకుని దహెగాం పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు శేఖర్, శ్రావణి కుటుంబసభ్యులతో పాటు గ్రామపెద్దలను పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చి నచ్చజెప్పారు. శేఖర్ తండ్రి శివార్ల సత్తయ్య, కుటుంబసభ్యులు కొడుకు, కోడలిని తమ ఇంటికి రావద్దని చెప్పడంతో శేఖర్.. అత్తవారి ఇంట్లోనే భార్యతో కలిసి ఉంటున్నాడు.

# జేఈఈ మెయిన్స్ 2026 షెడ్యూల్ విడుదల..

## మెయిన్స్ పరీక్షల తేదీలు ఇవే



**న్యూస్ డెస్క్, 19 అక్టోబర్ (కెరటం న్యూస్):** ఇంజనీరింగ్ కోర్సులలో ప్రవేశానికి నిర్వహించే జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ (జేఈఈ మెయిన్స్) 2026 తేదీలను ఖరారు చేశారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (NTA) ఇంజనీరింగ్ పరీక్ష మొదటి దశ జనవరి 21-30, 2026 మధ్య నిర్వహించబడుతుందని నిర్ణయించింది. రెండవ దశ పరీక్ష ఏప్రిల్ 1-10 తేదీలలో జరగనుంది. అయితే, దరఖాస్తు ప్రక్రియ షెడ్యూల్ ఇంకా పెండింగ్‌లో ఉంది. జేఈఈ మెయిన్ ఫేజ్ 1 పరీక్షకు ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ దాదాపు అక్టోబర్ 25వ తేదీన ప్రారంభమవుతుందని, ఫేజ్ 2 పరీక్షకు దరఖాస్తు ప్రక్రియ జనవరి 2026 చివరిలో ప్రారంభమవుతుందని వర్గాలు సూచిస్తున్నాయి.

# ప్రధాని పర్యటనలో భద్రతాలోపం..



# నాణ్యమైన విద్యను అందించడమే మా లక్ష్యం



**న్యూస్ డెస్క్, 19 అక్టోబర్ (కెరటం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు పెద్దపేట వేస్తుందని, విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు బడ్జెట్లో ప్రత్యేక నిధులు కేటాయించడం జరిగిందని, అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యను అందించేందుకు యంగ్ ఇండియా మోడల్ స్కూల్ నిర్మిస్తున్నామని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక ప్రణాళిక, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

ఆదివారం ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం బోనకల్లు మండలం లక్ష్మీపురం గ్రామంలో నిర్మాణ దశలో ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌ను ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి మల్లు భట్టి విక్రమార్క పరిశీలించారు. భవన నిర్మాణ పనుల్లో ఎక్కడ రాజీ పడవద్దని అధికారులకు ఉపముఖ్యమంత్రి సూచించారు. యంగ్ ఇండియా స్కూల్‌ను అనుసంధానం చేస్తూ నిర్మించే రహదారులపై అధికారులతో చర్చించారు.

యంగ్ ఇండియా స్కూల్ కోసం సూచించిన ప్లాన్ ప్రకారం.. నిర్మాణాలు జరగాలని అన్ని వసతులతో కూడిన సౌకర్యాలను ఏర్పాటు చేయాలన్నారు. నిర్మాణం కోసం ఉపయోగించే మెటీరియల్ విషయంలో కూడా ఎక్కడ రాజీపడొద్దని చెప్పారు.

# మల్లోజుల, ఆశన్న లొంగుబాటుపై మావోయిస్టు పార్టీ సంచలన లేఖ



**న్యూస్ డెస్క్, 19 అక్టోబర్ (కెరటం న్యూస్):** వరుస లొంగుబాట్లపై మావోయిస్టు పార్టీ కీలక ప్రకటన చేసింది. ఇటీవల తమ అనుచరులతో లొంగిపోయిన మల్లోజుల వేణుగోపాల్ రావు అలియాస్ సోను, తక్కళ్లపల్లి వాసుదేవరావు అలియాస్ ఆశన్న అలియాస్ సతీశ్?లు విప్లవ ద్రోహులుగా మారారని మావోయిస్టు పార్టీ ఆరోపించింది. వారు కేంద్ర కమిటీతో చర్చించకుండానే తమ అనుచరులతో లొంగిపోయారని మావోయిస్టు కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్ పేరుతో తాజాగా లేఖను విడుదల చేసింది. విప్లవ ద్రోహులుగా, పార్టీ విచ్ఛిన్నకారులు, విప్లవ ప్రతిఘాతకులుగా మారి శత్రువులకు లొంగిపోయిన మల్లోజుల, ఆశన్న ముఠాను పార్టీ నుంచి బహిష్కరిస్తున్నామని స్పష్టం చేసింది. వారికి తగిన శిక్ష విధించాల్సిందిగా విప్లవ ప్రజలకు పిలుపునిస్తున్నామని లేఖలో పేర్కొంది. పార్టీకి, విప్లవ ప్రజలకు చెందిన ఆయుధాలను శత్రువులకు అప్పగించారని ఈ చర్య విప్లవ ద్రోహం, పార్టీ విచ్ఛిన్నకర చర్య అని పేర్కొన్నారు.

2011 చివరి నుంచి విప్లవోద్యమం గడ్డు స్థితిని ఎదుర్కొంటూ వస్తోంది. దేశవ్యాప్తంగా విప్లవోద్యమం 2018 నాటికి తాత్కాలిక వెనుకంజకు గురయ్యాయి.

# మల్లోజుల, ఆశన్న లొంగుబాటుపై మావోయిస్టు పార్టీ సంచలన లేఖ

అప్పటి నుంచి మల్లోజుల రాజకీయ బలహీనతలు బయటపడుతూ వచ్చాయని 2020 డిసెంబర్ లో జరిగిన కేంద్ర కమిటీ సమావేశంలో దండకారణ్య విప్లవాచరణలోని కొన్ని లోపాలను మల్లోజుల స్వీయాత్మక విశ్లేషణతో కూడిన నిర్ధారణలు చేస్తూ ఒక పత్రాన్ని ప్రవేశపెట్టారు. దాన్ని కేంద్ర కమిటీ తిరస్కరించింది. ఆ తర్వాత ఆయనలోని తప్పుడు రాజకీయ భావాలను విమర్శించి, సరిదిద్దడానికి పార్టీ కృషి చేసింది. 2025 మేలో పార్టీ ప్రధాన కార్యదర్శి బసవరాజు మరణం తర్వాత మల్లోజులలో సైద్ధాంతిక, రాజకీయ, నిర్మాణ బలహీనతలు గుణాత్మక మార్పును సంతరించుకుని శత్రువు ముందుమోకరిల్లేలా చేశాయి.

ప్రాణత్యాగానికి సిద్ధపడి విప్లవోద్యమానికి నాయకత్వం అందిస్తూనే తన అభిప్రాయాలను, తన వాదనలను కేంద్ర కమిటీలో, పొలిట్ బ్యూరోలో చర్చించి విప్లవోద్యమంలోని తప్పులను సరిదిద్దడానికి కృషి చేసి ఉంటే ఆయనలో నిజాయితీ ఉందని అంగీకరించేవాళ్లం. కానీ అందుకు సిద్ధపడకుండా పార్టీ నిర్మాణ పద్ధతిని పాటించకుండా శత్రువుల ముందు లొంగిపోయాడు అంటేనే మల్లోజులలో నిజాయితీ లేదని కేవలం ప్రాణభీతిని కప్పిపుచ్చుకునే అవకాశవాదం అని తేలిపోయిందని లేఖలో పేర్కొన్నారు. గత కొద్ది నెలలుగా వివిధ స్థాయిల పార్టీ కమిటీ సభ్యులతో పార్టీని చీల్చే కుట్రకు మల్లోజుల పూనుకున్నాడని ఆరోపించారు. పార్టీ రాజకీయ–సైనిక పంథాలపై దృఢంగా నిలబడిన పార్టీ కమిటీ సభ్యులను, పార్టీ, పీ.ఎల్.జీ.ఏ. సభ్యులను పథకం ప్రకారం దూరం పెడుతూ వచ్చారని ఇవి అరాచకవాద, పార్టీ విచ్ఛిన్నకర చర్యలేనని పేర్కొన్నారు.

సోను ఆయన అనుచరులు శత్రువులకు లొంగిపోతే లొంగిపోవచ్చు. కానీ పార్టీకి, విప్లవ ప్రజలకు చెందిన ఆయుధాల్ని పార్టీకి అప్పగించాలనే పార్టీ నిబంధనలు పాటించకుండా 50 ఆయుధాలను శత్రువులకు అప్పగించారని రాశారు. ఎందరో కామ్రేడ్స్ శత్రు సాయుధ బలగాలతో పోరాడి ప్రాణాలర్పించి వారి నుంచి స్వాధీనం చేసుకున్న ఆయుధాల్ని శత్రువులకు అప్పగించడమంటే విప్లవకారులను హత్య చేయడానికి/ విప్లవకారులను హత్య చేయమని శత్రువులకు అందించడమేనని మండిపడ్డారు. విప్లవ ద్రోహిగా మారిన మల్లోజులను ఆయనతో కలిసి శత్రువుకు లొంగిపోయిన దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు వివేక్, డీకే ఎస్.జెడ్.సీ. ప్రత్యామ్నాయ సభ్యురాలు దీప, 10 మంది డివిజనల్ కమిటీ/కంపెనీ పార్టీ కమిటీ సభ్యులను పార్టీ నుంచి బహిష్కరిస్తున్నామని పేర్కొన్నారు.

మహారాష్ట్ర సీఎంతో మల్లోజులకు సంబంధాలు:

గతేడాది చివర్లో తన జీవిత సహచరిని, మరికొందరిని మహారాష్ట్ర సీఎం ఫడ్నవీస్ సమక్షంలో పోలీసులకు లొంగిపోవడానికి పథకం రూపొందించినప్పటి నుండే మల్లోజుల ఫడ్నవీస్, పోలీసు ఉన్నతాధికారులతో సంబంధాల్లో ఉన్నాడని ఇటీవల జరుగుతున్న పరిణామాల ద్వారా అర్థం అవుతోందని ఆరోపించారు. విప్లవ పార్టీలో ఉంటూనే శత్రువుతో సంబంధాలు కొనసాగించడం అంటే కోవర్టుగా మారడమేనని ఇలాంటి విప్లవ ద్రోహికి, కోవర్టుకు నూతన పద్ధతుల్లో భారత విప్లవోద్యమాన్ని నిర్మిస్తానని అనడానికి నైతిక అర్హత లేదని పేర్కొన్నారు. మల్లోజుల ఆయన 61 మంది అనుచరులు లొంగిపోవడం వల్ల విప్లవోద్యమానికి నష్టం తాత్కాలికమేనని దీని ప్రభావం దీర్ఘకాలం ఉండదన్నారు. కొందరు పార్టీ నాయకులు, కొందరు ప్రజాసైన్యం కమాండర్ల లొంగుబాట్లతో విప్లవోద్యమం శాశ్వత ఓటమికి గురికాదని పేర్కొన్నారు. శత్రువుకు లొంగిపోయిన విప్లవద్రోహానికి పాల్పడిన మల్లోజుల విప్లవోద్యమాన్ని నూతన పంథాలో నిర్మిస్తాననటం బూటకం అన్నారు.

మంత్రితో సంబధాలు:

ఈ విప్లవద్రోహంలో మల్లోజులతో భాగస్వామిగా ఉన్న డీకే ఎస్.జెడ్.సి నార్త్ జోనల్ బ్యూరో ఇన్ చార్జి సతీశ్, ముగ్గురు ఎస్.జెడ్.సీ.ఎంలు సంతూ, భాస్కర్(రాజ్ మన్), రనీతలు 150 మందితో కలిసి ఆయుధాలతో లొంగిపోయారనే వార్త వచ్చింది. ఈ నలుగురు ఎస్.జెడ్.సీ.ఎంలు మల్లోజులలాగే పార్టీని చీలదీసి పార్టీకి, విప్లవ ప్రజలకు చెందిన ఆయుధాల్ని శత్రువుకు అప్పగించి విప్లవ ద్రోహులుగా మారిపోయారని ఆరోపించారు. సతీశ్ గత కొద్ది నెలలుగా పోలీసు ఉన్నతాధికారులతో, ఛత్తీస్ గఢ్ రాష్ట్ర పోలీసు మంత్రితో సంబంధాల్లో ఉంటూ కోవర్టుగా వ్యవహరించినట్లు ఈ మధ్య పరిణామాల ద్వారా అర్థం అవుతుందన్నారు. మల్లోజుల, సతీశ్ లో దశాబ్ద కాలం నుంచి కొనసాగుతున్న మితవాద భావాలు క్రమంగా మితవాదంగా మారి కగార్ యుద్ధంతో అతి మితవాద అవకాశ వాదంగా మారి ఇప్పుడు విప్లవ ద్రోహంగా, విప్లవ ప్రతిఘాతక స్థాయికి చేరిందని పేర్కొన్నారు. ఈ పరిణామాన్ని సకాలంలో సరిగా అంచనా వేయడంలో మేము విఫలం అయ్యాం. ఈ వైఫల్యత ఫలితంగా వాళ్లిద్దరు తమ నాయకత్వ స్థానాలను ఉపయోగించుకుని విప్లవోద్యమానికి తీవ్రమైన నష్టం కలిగించారని ఈ పరిణామాలను సమీక్షించుకుని తగిన గుణపాఠాలు తీసుకుంటామని తెలిపారు.

తన్ని తరమండి:

విప్లవానికి ద్రోహులుగా మారిన మల్లోజుల సతీశ్ ముఠా సరైన మార్గంలో విప్లవోద్యమాన్ని పునర్నిర్మిస్తామనడం బూటకం అని ఈ విప్లవ ద్రోహులు ప్రజాపోరాటాల పేరుతో ప్రజల వద్దకు వస్తే వారిని తన్ని తరమాల్సిందిగా పిలుపునిస్తున్నామన్నారు. మల్లోజుల, సతీశ్?లో విప్లవ ద్రోహాన్ని ఇప్పటికైనా, ఇకముందయినా అర్థం చేసుకుని ప్రజాపక్షానికి తిరిగి రావాల్సిందిగా ఆ ముఠాలోని పార్టీ సభ్యులకు, పీ.ఎల్.జీ.ఏ.సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నామని అలాంటి వారికి పార్టీ నుంచి ఎలాంటి ప్రమాదం ఉండదని హామీ ఇస్తున్నామని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ఇంటలిజెన్స్ ఏజెన్సీలతో కలిసి పార్టీని చీలదీసే విప్లవ ప్రతిఘాతక కార్యకలాపాలను ఇకనైనా ఆపేయాలని మల్లోజుల, సతీశ్ లను హెచ్చరించారు.

లొంగిపోతే లొంగిపోండి కానీ..

ఆపరేషన్ కగార్?తో ప్రాణభీతి ఉన్నవారెవరైనా లొంగిపోదలిస్తే లొంగిపోవచ్చు కానీ పార్టీకి, విప్లవ ప్రజలకు చెందిన ఆయుధాలను శత్రువుకు అప్పగించకూడదని కోరుతున్నట్లు లేఖలో పేర్కొన్నారు. ఇది విప్లవ ద్రోహం మాత్రమే కాదని విప్లవ ప్రతిఘాతకత అవుతుందని రాశారు. విప్లవ ప్రతిఘాతకులను విప్లవ ప్రజలు శిక్షించక తప్పదని పేర్కొన్నారు. మారుతున్న విప్లవ యుద్ధ స్వాభావిక లక్షణాలకు తగినట్టుగా మన రాజకీయ–సైనిక పంథా మరింత సంపన్నం చేసుకుని భారత విప్లవోద్యమాన్ని కొనసాగిద్దామని యావత్ దేశ ప్రజానీకానికి పిలుపునిస్తున్నామని పేర్కొన్నారు. విప్లవోద్యమంలో వెనకంజలు, ఓటములు తాత్కాలికమేనని మల్లోజుల, సతీశ్ ముఠాల ద్వారా సృష్టించబడ్డ ఈ స్థితిని పార్టీలో ఏర్పడిన సంక్షోభంగా గుర్తించి ఈ సంక్షోభాన్ని అధిగమిద్దాం అని పిలుపునిచ్చారు. మల్లోజుల, సతీశ్?లు సరెండరైనా రేపు మరొకరు లొంగిపోయినా పార్టీ మాత్రం శత్రువుకు సరెండర్ కాదని దేశ ప్రజలకు హామీ ఇస్తున్నామని పేర్కొన్నారు. వర్గాలున్నంతకాలం ఈ వర్గపోరాటాలు వాటి ఉన్నత రూపాలుగా ప్రజా యుద్ధాలు కొనసాగుతాయని పేర్కొన్నారు.

## కానిస్టేబుల్ హత్య కేసు నిందితుడు రియాజ్ అరెస్ట్




**న్యూస్ డెస్క్, 19 అక్టోబర్ (కెరటం న్యూస్):** నిజామాబాద్ జిల్లాలో కానిస్టేబుల్గా విధులు నిర్వహిస్తున్న ప్రమోద్ హత్య కు గురైన ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం గా మారిన విషయం తెలిసిందే. వాహనాల దొంగతనాలు, చైన్ స్నాచింగ్ నేరాలకు పాల్పడుతున్న షేక్ రియాజ్ఆ చూకీ సమాచారం లభించిన వెంటనే అతడిని పట్టుకుని పోలీస్‌స్టేషన్‌కు తీసుకొస్తున్న కానిస్టేబుల్ ప్రమోద్‌ను నిందితుడు కత్తితో పొడిచి పరారయ్యాడు. ఈ ఘటనపై స్పందించిన డీజీపీ శివధర్‌రెడ్డి సీరియస్ అయ్యారు. సిన్సియర్‌గా విధులు నిర్వర్తిస్తున్న కానిస్టేబుల్ ప్రాణాలు కోల్పోవడం పట్ల ఆయన తీవ్ర విచారం వ్యక్తం చేశారు. హత్య చేసిన షేక్ రియాజ్‌ను వెంటనే పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్‌ను ఆదేశించారు. దీంతో అనేక బృందాలుగా విడిపోయిన పోలీసులు.. ఆదివారం మధ్యాహ్నం సారంగపూర్ సమీపంలో షేక్ రియాజ్ ను అదుపులోకి తీసుకున్నారు.

## మెట్రోలో బుల్లెట్ కలకలం.. మైనర్ బాలుడి బ్యాగ్ ఓపెన్ చేసి చూడగా!?



**న్యూస్ డెస్క్, 19 అక్టోబర్ (కెరటం న్యూస్):** మెట్రోలో ప్రయాణించే మైనర్ బాలుడి బ్యాగులో బుల్లెట్ లభ్యమైన సంఘటన కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. మూసాపేట్ మెట్రో రైల్వే స్టేషన్ సిబ్బంది ప్రయాణికులను తనిఖీ చేస్తుండగా ఓ మైనర్ బాలుడి బ్యాగ్ లో తుపాకీ లో ఉపయోగించే ఒక బుల్లెట్ లభ్యమయింది. దీంతో మెట్రో రైల్ సిబ్బంది కూకట్‌పల్లి పోలీసులకు సమాచారం అందించారు. బాలుడిని విచారించిన కూకట్ పల్లి పోలీసులు మైనర్ బాలుడు బీహార్ కు చెందిన వ్యక్తిగా గుర్తించారు. బాలుడు తన సవతి తండ్రి ఎండీ. ఆలం(28) తో కలిసి మూసాపేట్ ప్రగతి నగర్ లో నివాసం ఉంటున్నారు. తండ్రి ఆలం తన సొంత ఊరు నుంచి బుల్లెట్ తీసుకొచ్చినట్టు బాలుడు పోలీసులకు తెలిపాడు. బాలుడు ఇచ్చిన వివరాల ఆధారంగా బాలుడు తండ్రి ఆలంను అదుపులో తీసుకుని విచారించనున్నట్టు సీఐ సుబ్బారావు తెలిపారు.

## పీఏ గాళ్లు ఓట్లు వేస్తేనే గెలిచారా?

### ఎమ్మెల్యేలు, ఎంపీల పీఏలకు సామాన్య మహిళ స్ట్రాంగ్ వార్నింగ్



**న్యూస్ డెస్క్, 19 అక్టోబర్ (కెరటం న్యూస్):** ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీల పీఏలపై ఓ సామాన్య మహిళ సోషల్ మీడియాలో విరుచుకుపడింది. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ ఏ పార్టీ ప్రజాప్రతినిధులు అయినా పీఏలు, వాళ్ల కుటుంబ సభ్యులు ఓట్లు వేస్తేనే గెలవలేదని ప్రజలు ఓట్లు వేస్తేనే గెలిచారని అన్నారు. కానీ ప్రజలకు ఏమైనా కష్టం వచ్చిందని వెళితే పీఏలు అడ్డుకుంటారని అన్నారు.మీ కుటుంబ సభ్యుల అపాయింట్మెంట్లు అడగట్లేదని ప్రజలు ఓట్లు వేస్తే గెలిచిన నాయకుల అపాయింట్ మెంట్లు అడిగితే ఎందుకు ఇవ్వట్లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీరు వేసిన నాలుగు ఓట్లతోనే గెలవలేదని అపాయింట్మెంట్ ఇవ్వలేనంత బిజీగా ఉన్నప్పుడు అసలు ఎమ్మెల్యేగా ఎందుకు ఉన్నారని విరుచుకుపడ్డారు. పర్సనల్ పనులు చేసుకునేందుకే ఎమ్మెల్యేలు, ఎంపీలుగా గెలిచారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. అతి చేసే పీఏలను చెప్పుతో కొట్టాలి అంటూ ఓ రేంజ్ లో రెచ్చిపోయారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

## నాణ్యమైన విద్యను అందించడమే మా లక్ష్యం: భట్టి

**న్యూస్ డెస్క్, 19 అక్టోబర్ (కెరటం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు పెద్దపేట వేస్తుందని, విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు బడ్జెట్లో ప్రత్యేక నిధులు కేటాయించడం జరిగిందని, అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యను అందించేందుకు యంగ్ ఇండియా మోడల్ స్కూల్ నిర్మిస్తున్నామని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక ప్రణాళిక, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

ఆదివారం ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం బోనకల్లు మండలం లక్ష్మీపురం గ్రామంలో నిర్మాణ దశలో ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌ను ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి మల్లు భట్టి విక్రమార్క పరిశీలించారు. భవన నిర్మాణ పనుల్లో ఎక్కడ రాజీ పడవద్దని అధికారులకు ఉపముఖ్యమంత్రి సూచించారు. యంగ్ ఇండియా స్కూల్‌ను అనుసంధానం చేస్తూ నిర్మించే రహదారులపై అధికారులతో చర్చించారు.

యంగ్ ఇండియా స్కూల్ కోసం సూచించిన ప్లాన్ ప్రకారం.. నిర్మాణాలు జరగాలని అన్ని వసతులతో కూడిన సౌకర్యాలను ఏర్పాటు చేయాలన్నారు. నిర్మాణం కోసం ఉపయోగించే మెటీరియల్ విషయంలో కూడా ఎక్కడ రాజీపడొద్దని చెప్పారు. నిర్మాణ పనుల్లో మరింత వేగాన్ని పెంచాలని అందుకు అవసరమైన కూలీలను వెంటనే ఏర్పాటు చేసుకోవాలని గుత్తేదారులకు సూచించారు. యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణ దశలో ఉన్న పునాదులను దగ్గరుండి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా యంగ్ ఇండియా స్కూల్ కన్‌స్ట్రక్షన్ ప్లాన్‌ని పరిశీలన చేశారు.

నిర్మాణ దశలో ఉన్న పాఠశాల ప్రాంగణాన్ని కలిగి తిరుగుతూ.. అధికారులతో కలిసి పరిశీలన చేశారు. విద్య అనేది భవిష్యత్తు తరాలకు మనం అందించే ఒక అతిపెద్ద ఆస్తి అని చెప్పారు. తెలంగాణ బిడ్డలకు అంతర్జాతీయ స్థాయిలో నాణ్యమైన విద్యను అందించాలని సంకల్పంతో ప్రజా ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ పాఠశాలలకు శ్రీకారం చుట్టింది. విద్య విషయంలో ప్రజా ప్రభుత్వం ఎక్కడ రాజీ పడబోదని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి శ్రీజ, మధిర మాజీ శాసనసభ్యులు కొండబాల కోటేశ్వరరావు, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారి నరసింహారావు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## వ్యవసాయం దండగ కాదు.. పండగ చేయాలి

**న్యూస్ డెస్క్, 19 అక్టోబర్ (కెరటం న్యూస్):** రాష్ట్రంలో వ్యవసాయ రంగం అభివృద్ధి చెందాలంటే రైతులు లాభపడే విధంగా పాలన సాగాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఆదివారం శిల్పకళావేదికలో శిక్షణ పొందిన సర్వేయర్లకు సర్టిఫికెట్లు, లైసెన్సులు అందజేసిన అనంతరం ఆయన ప్రసంగించారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. వ్యవసాయం దండగ కాదు.. పండగ కావాలన్నారు. రైతు లాభపడాలి.. రైతుకు అన్యాయం చేస్తే అది మన కుటుంబ సభ్యుడికి అన్యాయం చేసినట్టే అవుతుంది అని అన్నారు.

దేశంలో తెలంగాణ మొదటి స్థానంలో ఉండాలని సీఎం పిలుపునిచ్చారు. “2047 విజన్ డాక్యుమెంట్ కోసం మీ సలహాలు, సూచనలు ఇవ్వండి. ప్రజలను భాగస్వాములను చేసేలా చట్టాలు రూపొందిస్తాం” అని చెప్పారు. “మాకు ప్రత్యేక సైన్యం లేదు.. మీరే మా సైన్యం” అని రేవంత్ అన్నారు. రాజులు యుద్ధాలు చేసినా, కొమరం భీం చేసిన సాయుధ పోరాటం కూడా భూమి కోసం, భుక్తి కోసం జరిగిందని ఆయన గుర్తుచేశారు. “కన్నతల్లి మీద ఎంత ప్రేమ చూపిస్తామో, భూమిపై కూడా అంతే ప్రేమ చూపించాలి. భూములు లాక్కోవాలని చూసిన ప్రతీసారి తిరుగుబాట్లు వచ్చాయి. ధరణి చట్టం కొద్దిమంది దొరలకు చుట్టం అయ్యింది. ధరణి దోపిడీ నుండి మొన్న జరిగిన ఎన్నికలతో ప్రజలు విముక్తి పొందారు” అని సీఎం రేవంత్ వ్యాఖ్యానించారు.

## జేఈఈ మెయిన్స్ 2026 షెడ్యూల్ విడుదల.. మెయిన్స్ పరీక్షల తేదీలు ఇవే

**న్యూస్ డెస్క్, 19 అక్టోబర్ (కెరటం న్యూస్):** ఇంజనీరింగ్ కోర్సులలో ప్రవేశానికి నిర్వహించే జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ (జేఈఈ మెయిన్స్) 2026 తేదీలను ఖరారు చేశారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (NTA) ఇంజనీరింగ్ పరీక్ష మొదటి దశ జనవరి 21–30, 2026 మధ్య నిర్వహించబడుతుందని నిర్ణయించింది. రెండవ దశ పరీక్ష ఏప్రిల్ 1–10 తేదీలలో జరగనుంది. అయితే, దరఖాస్తు ప్రక్రియ షెడ్యూల్ ఇంకా పెండింగ్‌లో ఉంది. జేఈఈ మెయిన్ ఫేజ్ 1 పరీక్షకు ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ దాదాపు అక్టోబర్ 25వ తేదీన ప్రారంభమవుతుందని, ఫేజ్ 2 పరీక్షకు దరఖాస్తు ప్రక్రియ జనవరి 2026 చివరిలో ప్రారంభమవుతుందని వర్గాలు సూచిస్తున్నాయి. పరీక్ష తేదీలను షెడ్యూల్ చేస్తూ NTA ఒక పబ్లిక్ నోటీసు జారీ చేసింది. జేఈఈ మెయిన్ పరీక్ష రెండు దశలు కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ (CBT) మోడ్‌లో నిర్వహించనున్నారు. మరొక సలహాలో, ఆన్‌లైన్ దరఖాస్తులో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఉండటానికి విద్యార్థులు తమ పత్రాలను క్షుణ్ణంగా తనిఖీ చేసుకోవాలని NTA సూచించింది. ఆధార్ ప్రామాణీకరణ పేరు, పుట్టిన తేదీ, ఫోటోగ్రాఫ్ వంటి సమాచారాన్ని ఉపయోగించి జరుగుతుంది. ఇది UIDAI సెంట్రల్ ఐడెంటిటీస్ డేటా రిపోజిటరీ (CIDR) ద్వారా జరుగుతుంది. ఆధార్ కార్డులలో తల్లిదండ్రుల పేర్లు లేనందున, ఈ సమాచారాన్ని ఆన్‌లైన్ దరఖాస్తు ఫారమ్‌లో నమోదు చేయాలి. అభ్యర్థి పేరు ఆధార్ కార్డ్, 10వ తరగతి విద్యా సర్టిఫికేట్/మార్క్‌షీట్‌తో సరిపోలకపోతే, దరఖాస్తు సమయంలో దీన్ని సరిదిద్దుకునే ఎంపిక అందుబాటులో ఉంటుంది.

## యాదవ సోదరులకు మరిన్ని రాజకీయ అవకాశాలు కల్పిస్తాం-సదర్ సమ్మేళనంలో సీఎం

**న్యూస్ డెస్క్, 19 అక్టోబర్ (కెరటం న్యూస్):** హైదరాబాద్ ఎన్టీఆర్ గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన శ్రీ కృష్ణ సదర్ సమ్మేళనంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. సీఎంకు డబ్బు చప్పుళ్లతో కళాకారులు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయతో కలిసి రేవంత్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. యాదవరాజులు పరిపాలించిన నాటి నుండి హైదరాబాద్ లో సదర్ ఉత్సవాలను నిర్వహిస్తున్నారని అన్నారు. ఏ కష్టం వచ్చినా నమ్మినవారికి అండగా ఉండటం యాదవ సోదరుల లక్షణం అని చెప్పారు. యాదవ సోదరులు ప్రభుత్వానికి సహకరించడం వల్లనే హైదరాబాద్ నగరంలో శాంతి భద్రతలు కాపాడి, ప్రపంచ పెట్టుబడులకు నగరం నిలయమైందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరవాత సదర్ ను రాష్ట్ర ఉత్సవంగా నిర్వహించాలని కోరిన వెంటనే దానికి అంగీకరించామని చెప్పారు. యాదవులకు మరిన్ని రాజకీయ అవకాశాలు ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. తప్పకుండా వాటిని కల్పిస్తామని హామీ ఇచ్చారు.

## ‘మద్యం’ దరఖాస్తులు గడువు పొడిగింపు.. లాస్ట్ డేట్ ఎప్పుడంటే..?

**న్యూస్ డెస్క్, 19 అక్టోబర్ (కెరటం న్యూస్):** తెలంగాణలో కొత్త మద్యం దుకాణాల లైసెన్స్‌ల కోసం దరఖాస్తు చేసుకునే వారికి గుడ్‌న్యూస్. దరఖాస్తు గడువును ఈ నెల 23వ తేదీ వరకు పొడిగిస్తూ ఎక్సైజ్ శాఖ శనివారం (అక్టోబర్ 18 ) రాత్రి కీలక నిర్ణయం తీసుకుంది. వాస్తవానికి దరఖాస్తులు సమర్పించడానికి శనివారమే (అక్టోబర్ 18) చివరి తేదీ కావడంతో పెద్ద సంఖ్యలో వ్యాపారులు ఎక్సైజ్ కార్యాలయాలకు తరలివచ్చారు. అయితే, బీసీ రిజర్వేషన్లపై జరిగిన బంద్ కారణంగా ఆ రోజు బ్యాంకులు పనిచేయకపోవడంతో డీడీలు సమర్పించడంలో ఇబ్బందులు ఎదురయ్యాయని వ్యాపారులు వినతులు సమర్పించారు. ఈ వినతులను పరిగణలోకి తీసుకున్న ప్రభుత్వం దరఖాస్తుల తుది గడువును అక్టోబర్ 23 వరకు పెంచింది. ఈ గడువు పెంపు కారణంగా.. వాస్తవానికి ఈ నెల 23న జరగాల్సిన లక్కీ డ్రా కార్యక్రమాన్ని కూడా అక్టోబర్ 27వ తేదీకి వాయిదా వేశారు. ఈ వివరాలను ఎక్సైజ్ కమిషనర్ హరికిరణ్ తెలిపారు. కొత్త మద్యం పాలసీ (2025–27) కోసం గత నెల 26న దరఖాస్తుల దాఖలు ప్రక్రియ ప్రారంభమైంది. శుక్రవారం వరకు సుమారు 50 వేల దరఖాస్తులు రాగా.. తుది గడువు రోజు అయిన శనివారం ఒక్క రోజే రాత్రి 11 గంటల వరకు మరో 37 వేలకు పైగా దరఖాస్తులు అందినట్లు అధికారులు అంచనా వేశారు. దీంతో మొత్తంగా దరఖాస్తుల సంఖ్య దాదాపు 90 వేలు దాటినట్లు తెలుస్తోంది. సాయంత్రం 5 గంటల వరకు కార్యాలయాలకు చేరుకున్న వ్యాపారులకు టోకెన్లు ఇచ్చి మరీ రాత్రి పొద్దుపోయే వరకు దరఖాస్తులను స్వీకరించారు. రాష్ట్రంలో మొత్తం 2,620 మద్యం దుకాణాల కేటాయింపునకు ఈ దరఖాస్తులను పరిగణలోకి తీసుకోనున్నారు. కాగా, ఈసారి దరఖాస్తు రుసుమును గతంలో రూ. 2 లక్షలు ఉండగా.. రూ. 3 లక్షలకు పెంచడం గమనార్హం. దీంతో మొదట్లో దరఖాస్తు చేసుకునేందుకు ఎవరూ ముందుకు రాలేదు. లాస్ట్ డేట్ సమీపిస్తున్నకొద్దీ ఆశావాహులు టెండర్లు దాఖలు చేయగా.. శనివారం ఒక్కరోజే 37 వేలకు పైగా దరఖాస్తులు వచ్చాయి.

## కులాంతర వివాహం చేసుకుందని నిండు గర్భిణిని చంపిన మామ



**న్యూస్ డెస్క్, 19 అక్టోబర్ (కెరటం న్యూస్):** తన కుమారుడిని కులాంతర వివాహం చేసుకున్నదన్న కోపంలో ఓ వ్యక్తి నిండు గర్భిణి(తన కోడలు)ని గొడ్డలితో నరికి చంపాడు. ఈ అమానవీయ ఘటన కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా దహెగాం మండలం గెర్రెలో శనివారం జరిగింది. గెర్రె గ్రామానికి చెందిన శివార్ల శేఖర్ (బీసీ) అదే గ్రామానికి చెందిన తలండి శ్రావణి (ఎస్టీ)(21)ని ఏడాది క్రితం మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలోని ఓ ఆలయంలో ప్రేమ పెండ్లి చేసుకుని దహెగాం పోలీసులను ఆశ్రయించారు.

పోలీసులు శేఖర్, శ్రావణి కుటుంబసభ్యులతో పాటు గ్రామపెద్దలను పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చి నచ్చజెప్పారు. శేఖర్ తండ్రి శివార్ల సత్తయ్య, కుటుంబసభ్యులు కొడుకు, కోడలిని తమ ఇంటికి రావద్దని చెప్పడంతో శేఖర్.. అత్తవారి ఇంట్లోనే భార్యతో కలిసి ఉంటున్నాడు. శనివారం ఉదయం శేఖర్ తన మామ, అత్త, బావమరిదితో కలిసి వంట చెరుకు తేవడానికి వెళ్లాడు. ఇదే అదనుగా భా వించిన సత్తయ్య నేరుగా శ్రావణి ఇంటికి వెళ్లి ఆమెపై గొడ్డలితో దాడిచేశాడు. ప్రాణభయంతో శ్రావణి బయటకు పరుగులు తీసినా వెంబడించి మరీ మెడ, గొం తుపై బలంగా నరికాడు. స్థానికులు అక్కడికి చేరుకునేలోపే సత్తయ్య పారిపోయాడు. అప్పటికే శ్రావణి చనిపోయింది. భర్త శేఖర్‌తో పాటు ఆమె తల్లి దండ్రులు అక్కడికి చేరుకొని కన్నీరు మున్నీరుగా విలపించారు. కాగజ్‌నగర్ డీఎస్పీ వాహీదుద్దీన్, రూరల్ సీఐ కుమారస్వామి,తహసీల్దార్ మునవార్‌షరీఫ్ ఘటనా స్థలాన్ని సందర్శించారు. మృతురాలి తండ్రి తలండి చెన్నయ్య ఫిర్యాదు మేరకు మామ శివార్ల సత్తయ్య, బావ కుమార్, తోటి కోడలు కవితపై కేసు నమోదు చేశారు. హత్యకు పాల్పడిన సత్తయ్య పోలీసుల అదుపులో ఉన్నట్లు సమాచారం

## ప్రధాని పర్యటనలో భద్రతాలోపం.. తప్పుడు పాస్‌లతో మోదీకి దగ్గరగా దుండగులు..!



**న్యూస్ డెస్క్, 19 అక్టోబర్ (కెరటం న్యూస్):** ప్రధాని నరేంద్ర మోడీ కర్నూలు పర్యటనలో భద్రత లోపం వెలుగు చూసింది. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సుండిపెంట హెలిపాడ్‌లో ప్రధానికి వీడ్కోలు సమయంలో పాస్‌ల జాబితాలో లేని వ్యక్తుల ప్రవేశం కలకలం సృష్టించింది. ఇతరుల పేరుతో ఉన్న పాసులతో ప్రధాని వలయంలోకి ఇద్దరు వ్యక్తులు ప్రవేశించారు. బీజేపీ నేతలు విశ్వరూపాచారి, తూముకుంట శివారెడ్డి పేర్లతో పాసులతో ఇద్దరు వ్యక్తులు ప్రవేశించారు. పాసులు ఉన్నవారు కాకుండ వెంకటేశ్వర్లు, బాలముని అనే వ్యక్తులు వెళ్లారని గుర్తించారు. ప్రస్తుతం వీరికి సంబంధించిన ఫొటోలు వైరల్ అవుతున్నాయి. అసలు ఉన్న వారికి తెలియకుండా పాసులు దక్కించుకొని ట్యాంపరింగ్ చేశారనే అనుమానాలు ఉన్నాయి. వీఐపీల కోటాలో పాసులు లేని వారు కాకుండా వేరే వాళ్ళు వెళ్లడం కలకలం సృష్టిస్తోంది. ప్రమాదకర వ్యక్తులు ఇలాగే వెళ్లి ఉంటే పరిస్థితి ఏంటి..? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అత్యంత భద్రత చర్యలు తీసుకునే ప్రధాని పర్యటనలో భద్రత లోపాలపై ఇప్పటికే బీజేపీ పెద్దలు, పోలీస్ అధికారులకు ఫిర్యాదులు చేసినట్టు సమాచారం..

## నా కాల్‌డేటా ఇస్తా.. తమరూ ఇస్తారా

**న్యూస్ డెస్క్, 19 అక్టోబర్ (కెరటం న్యూస్):** తన ఏళ్ల కాల్‌డేటా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నానని, జోగి రమేశ్ కూడా ఇస్తారా అని మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ సవాల్ విసిరారు. తనకు రాజకీయ పెట్టింది తానేనన్న జోగి రమేశ్ వ్యాఖ్యలకు ఆయన స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. 2029 ఎన్నికల్లో మైలవరం నుంచి తాను గెలిచానని, జోగి రమేశ్ ఓడిపోయారని గుర్తు చేశారు. ప్రత్యర్థులుగా రెండు సార్లు పోటీ చేస్తే కూడా ఓడిపోయారని ఎద్దేవా చేశారు. అలాంటి వ్యక్తి తనకు రాజకీయ భిక్ష పెట్టడమేంటని వసంత కృష్ణ ప్రసాద్ ప్రశ్నించారు. తమ కుటుంబ 50 ఏళ్లుగా రాజకీయాల్లో ఉందని, మైలవరం నుంచి రెండు సార్లు ఎమ్మెల్యేగా పని చేసిన తనపై ఎలాంటి ఆరోపణలు లేవన్నారు. నకిలీ మద్యం కేసు ఏ1 నిందితుడు జనార్ధన్ రావు వ్యవహారంలో తమ ప్రమేయం లేదని చెప్పారు. లోకేశ్, కోటేశ్వరరావు, తనపై వాట్సాప్ చాట్‌లు జోగి రమేశ్ తయారు చేయించి నేరానికి పాల్పడ్డారన్నారు. బూడిద వ్యవహారంలో ఏ ఆధారాలతో తనపై ఆరోపణలు చేశారని వసంత కృష్ణ ప్రసాద్ నిలదీశారు.

## టీసీఏ ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా డా. కూరపాటి ప్రదీప్ కార్యదర్శి గా వీరేష్ గౌడ్

**ప్రకటించిన తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ధరం గురువ రెడ్డి**



**ఖమ్మం బ్యూరో, 19 అక్టోబర్ (కెరటం న్యూస్):** ఖమ్మం జిల్లా ప్రైవేట్ వైద్య రంగంలో తన విశేష సేవలతో ప్రముఖ వైద్యులుగా గుర్తింపు పొందిన ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు, న్యాయవాది, సమాజ సేవకులు డాక్టర్ ప్రదీప్ కుమార్ కూరపాటికి మరో ప్రతిష్టాత్మక ఘనత దక్కింది. డాక్టర్ ప్రదీప్ కుమార్ ను తాజాగా తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ (టీసీఏ) ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా నియమిస్తూ ఆ సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధరం గురవరెడ్డి ప్రకటన జారీ చేశారు. ఈ సందర్భంగా ఆదివారం నాడు తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ విజయ చందర్ రెడ్డి ఖమ్మం విచ్చేసి డాక్టర్ ప్రదీప్ ను వీరేశ్ గౌడ్ ను సత్కరించి అభినందించారు. హెచ్ సి ఎ లో జరిగిన అవినీతి, అక్రమాల గురించి డాక్టర్ విజయ చందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ క్రికెటర్లను ప్రోత్సహించడానికి టిసిఎ ఎల్లప్పుడూ ముందుంటుందని గత 30 సంవత్సరాలుగా హెచ్ సి ఎ లో జరిగిన అవినీతిని ఖండించారు. ఇక నుంచి టి సి ఎ గ్రామీణ స్తాయి నుంచి క్రికెటర్లను ప్రోత్సహిస్తుందని పారదర్శకంగా పనిచేస్తుందని ఈ సందర్భంగా వారు చెప్పారు. డాక్టర్ కూరపాటి ప్రదీప్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి జిల్లా అధ్యక్షుడిగా ఎంపిక చేసిన రాష్ట్ర సభ్యులందరికీ విజయ్ చందర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు .వీరేష్ గౌడ్ మాట్లాడుతూ ఎటువంటి అవకతవకలకు తావు లేకుండా ఖమ్మం జిల్లా టి సి ఎ ఖమ్మం క్రికెటర్ల సెలక్షన్ జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా విజయచందర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా ఎంపికైన డాక్టర్ ప్రదీప్ కి ఖమ్మం లోని వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు.



## దీపావళి పర్వదిన శుభాకాంక్షలు తెలిపిన

**- మాజీ ఎంపీ నామ**



**హైదరాబాద్ బ్యూరో, 19 అక్టోబర్ (కెరటం న్యూస్):** రాష్ట్ర ప్రజలకు బిఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు దీపావళి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతంగా దీపావళి జరుపుకోవడం మన సంప్రదాయమన్నారు. కుల, మత, వర్గాలకు అతీతంగా అందరినీ ఏకం చేసే పండుగ దీపావళి అని పేర్కొన్నారు. ప్రతి ఇంటా ఈ దీపావళి ఆనంద దీపావళి కావాలని అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని నామ ఆకాంక్షించారు. దీపావళి సందర్భంగా టపాసులు కాల్చేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రజలకు నామ సూచించారు. ఈ దీపావళి ప్రజలందరికీ సర్వ శుభాలు, శాంతి సౌభాగ్యాలు ప్రసాదించాలని నామ ఆ భగవంతుని ప్రార్థించారు.

## ప్రజలకు ఎంపీ వద్దిరాజు దీపావళి శుభాకాంక్షలు



హైదరాబాద్ బ్యూరో, 19 అక్టోబర్ (కెరటం న్యూస్): దీపావళి (దీపాల పండుగ),సదర్ ఉత్సవాల సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తెలంగాణ ప్రజలందరికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.చెడుపై విజయం సాధించిన మంచికి ప్రతీక ఈ దీపాల పండుగ,వెలుగుల వేడుక అని ఒక ప్రకటనలో ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.ఇది నరకాసురుడిని వధించిన మంచి రోజు అని, భక్తిశ్రద్ధలతో ధనలక్ష్మికి ప్రత్యేక పూజలు చేసే,సర్వజన హితాన్ని కోరుతూ నోముకునే శుభ దినమని ఎంపీ రవిచంద్ర చెప్పారు.ఈ పర్వదినం సందర్భంగా యాదవ సమాజం సదర్ ఉత్సవాలను ఘనంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్నదన్నారు.ఈ పర్వదినాల సందర్భంగా ఎటువంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా తగు జాగ్రత్తలు తీసుకుని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందోత్సవాల మధ్య జరుపుకోవలసిందిగా ఎంపీ రవిచంద్ర కోరారు.ప్రతి ఇంటా సుఖ సంతోషాలు, సిరి సంపదలతో తులతూగాలని,వెలుగులు ప్రసరించాలని ఎంపీ రవిచంద్ర ఆకాంక్షించారు.

## బీసీల కు 42శాతం రిజర్వేషన్లు సాధించే వరకు ఉద్యమం

**బంద్ ను విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు**

**బీసీ సంఘాల నాయకుల సమావేశంలోసంఘం సీనియర్ నాయకులు గుండాల కృష్ణ**



**ఖమ్మం టౌన్, 19 అక్టోబర్ (కెరటం న్యూస్):** బీసీలకు 42శాతం రిజర్వేషన్ సాధించే వరకు ఉద్యమం ఆగదని బిఆర్ ఎస్ ,బీసీ సంఘం సీనియర్ నాయకులు గుండాల కృష్ణ స్పష్టం చేశారు. ఈమేరకు ఖమ్మం లో ఆదివారం జరిగిన బీసీ కులాల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ల అమలు బిల్లు పై హైకోర్టు స్టే విధించడవల్ల నే నిరసనగా బంద్ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు.రిజర్వేషన్ల అమలుకోసం కాంగ్రెస్ ,బిజెపి పార్టీలు బంద్ లో పాల్గొనడం వల్ల వారి బాధ్యత మరింత గాపెరిగిందన్నారు.దీనిలో భాగంగా కాంగ్రెస్ పార్టీ 9వషెడ్యూల్ లో బిల్లు చేర్చడానికి ఉద్యమించాలని,బిజెపి పార్టీ పార్లమెంటు లో ఆబిల్లు ఆమోదం పొందేందుకు బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.లేనియెడల బిజెపి, కాంగ్రెస్ పార్టీలు భవిష్యత్ లో తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందన్నారు.బంద్ విజయవంతానికి కృషి చేసిన రాష్ట్రకార్పొరేషన్ల ఛైర్మన్ లు నాయుడు సత్యనారాయణ,రాయల నాగేశ్వర రావు,సీపీఐ( ఎం ) నాయకులు పోతినేని సుదర్శన్,నున్నా నాగేశ్వర్రావు,సిపిఐ నాయకులు భాగం హేమంత రావు, దండి సురేష్,సిపిఐ(ఎం ఎల్ మాస్ లైన్) సిపిఐ(ఎం ఎల్ ప్రజాపందా), సీపీఐ ( ఎం ఎల్ న్యూడెమోక్రసీ) నాయకులు పోటు రంగారావు,ఆవుల అశోక్, గాగినేపల్లి వెంకటేశ్వర్లు,టీడీపీ నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు, కేతినేని హరీష్ చంద్ర,కాంగ్రెస్ నాయకులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ ఎం.ఎస్. పి, నాయకులు తూ రుగంటిఅంజయ్య,బి.ఎస్. పి నాయకులు చెరుకుపల్లి నాగేశ్వరరావు,ఎం.ఆర్. పీ ఎస్,ఎస్సి, ఎస్టీ , ఉపాధ్యాయ,విద్యార్థి, ఉద్యోగ సంఘాలకు,కిరాణం అండ్ జాగిరీ,పెట్రోల్ బంకుల యాజమాన్యాలకు,ఛాంబర్ ఆఫ్ కామర్స్ వారికీ ఆయన కృత్ఙతలు తెలిపారు.భవిష్యత్ లోనూ రిజర్వేషన్ ల సాధనకోసం జరిగే ఆందోళనలకు కూడా ఇదే తరహా మద్దతు అందించాలని కోరారు ఈ సమావేశంలో బీసీ సంఘాల నాయకులు కురాకుల నాగభూషణం,బొమ్మా రాజేశ్వర రావు,కత్తి నెహ్రూ ,మేకల సుగుణా రావు, పెరుగు వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

## నక్షత్ర టౌన్షిప్ బ్రౌచర్ ఆవిష్కరించిన తుమ్మల యుగంధర్






**ఖమ్మం బ్యూరో, 19 అక్టోబర్ (కెరటం న్యూస్):** ఖమ్మం లోని ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ ఐన శ్రీనిధి ఎంక్లేవ్ వారి నూతన వెంచర్ నక్షత్ర టౌన్షిప్ బ్రౌచర్ ను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయులు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ శ్రీ తుమ్మల యుగంధర్ గారు ఆవిష్కరించి శ్రీనిధి సంస్థ వారు అనేక ప్రాంతాల్లో వేసిన వెంచర్లకు మంచి స్పందన లభించిందని అలాగే కస్టమర్లకు మంచి ఆదాయం వచ్చే విషయంలో శ్రీనిధి వారి ఆలోచించించి ఏ ఏ ప్రాంతంలో అభివృద్ధి కి అవకాశం ఉందో అక్కడ వెంచర్లు వేసి కస్టమర్లకు మంచి లాభాలు తెచ్చే విధంగా తమ ప్రణాళికను సిద్ధం చేసుకుంటారని ఇలాంటి వెంచర్లు ఖమ్మం మొత్తం విస్తరించి రియల్ ఎస్టేట్ లోనే ఖమ్మం జిల్లా మొదటి స్థానం లో ఉండాలని ఆకాక్షించారు. సంస్థ వారు డాక్టర్ తుమ్మల యుగంధర్ గారిని శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు వారితో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వళ్ల దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ రాయల నాగేశ్వర రావు మార్కెట్ యార్డ్ చైర్మన్ యరగర్ల హనుమంతరావు ముదిగొండ సొసైటీ చైర్మన్ తుపాకుల ఏడుకొండలు శ్రీనిధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వున్నం జగన్ సంక్రాంతి నాగేశ్వర రావు అక్కినేని పూర్ణ 15 వ డివిజన్ కార్పొరేటర్ రావూరి సైదాబాబు తాళ్లూరి గిరి పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజు మాజీ మంత్రి తన్నీరుతో కలిసి రైతులతో మాటామంతీ



**హైదరాబాద్ బ్యూరో, 19 అక్టోబర్ (కెరటం న్యూస్):** పొలాల వద్ద సద్ది తింటున్న మొక్కజొన్న రైతు లతో మాజీ మంత్రి, సిద్ధిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు మాటామంతీ జరిపారు. సిద్ధిపేట జిల్లా చిన్నకోడూరు మండలం గంగాపూర్ లో ఆదివారం మధ్యాహ్నం వ్యవసాయ బావి వద్ద హరీష్ రావు ఆత్మీయంగా పలకరించారు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రతో కలిసి కొద్దిసేపు నేలపై కూర్చొని రైతులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి పాలనలో తాము పడుతున్న బాధలను రైతులు హరీష్ రావు ముందు ఏకరువు పెట్టారు. రేవంత్ రెడ్డి అందరిని ఆగం చేస్తున్నడని, సన్న బియ్యం అన్నం ముద్ద అవుతున్నదని, మంచిగా ఉంటలేదని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా రంగనాయక సాగర్ నిర్మించడంతో నీళ్ల ఇబ్బందులు పోయాయని వారు వివరించారు. రెండు కాదు మూడు పంటలు కూడా పండిస్తున్నామంటే మీరు తెచ్చిన కాళేశ్వరం నీళ్ళేనని పేర్కొన్నారు. వ్యవసాయానికి సరిపడ కరెంట్ ఇవ్వడం లేదని, కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నపుడు మంచిగా ఉండేనని రైతులు హరీష్ రావుకు చెప్పారు. మిర్చి పంట వేయక ముందు మేము గుడిసెల్లో నివాసం ఉండేవారని, వేశాక భవనాలు నిర్మించుకున్నామంటే మీ దయ వల్లే అని రైతులు చెప్పుకొచ్చారు. తమకు రేవంత్ రెడ్డి సర్కార్ రుణమాఫీ చేయలేదని, మీరు చేయాలని హరీష్ రావును రైతులు కోరారు.

## మాజీ మంత్రి తన్నీరుతో కలిసి నూతన వధూవరులకు ఎంపీ వద్దిరాజు ఆశీస్సులు



**హైదరాబాద్ బ్యూరో, 19 అక్టోబర్ (కెరటం న్యూస్):** బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావుతో కలిసి నూతన వధూవరులు వినోద్ రావు-అపర్ణలను ఆశీర్వదించారు. సిద్ధిపేట బైపాస్ రోడ్డులో రూరల్ పోలీస్ స్టేషన్ వెనుక ఉన్న పద్మనాయక కళ్యాణ మండపంలో ఆదివారం వినోద్ రావు-అపర్ణల వివాహ విందు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి, సిద్ధిపేట శాసనసభ్యులు హరీష్ రావుతో కలిసి ఎంపీ రవిచంద్ర హాజరై అక్షింతలు వేసి నూతన వధూవరులు వినోద్ రావు-అపర్ణలకు ఆశీస్సులు అందజేశారు.

## కుల అహంకార హత్యలు ఇంకెన్నాళ్లు?

**అగ్రకులాల నాయకులకు అడ్డు లేదా?**

**అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్**



**భీమదేవరపల్లి, 19 అక్టోబర్ (కెరటం న్యూస్):** కొడుకు కులాంతర వివాహం చేసుకోవడం తప్పా? భారతదేశ వ్యాప్తంగా కులాంతర హత్యలు, దాడులు ,దౌర్జన్యాలు మర్డర్లు, కుల బహిష్కరణలు భారతదేశంలో వివిధ రాష్ట్రాలలో ఏదో ఒక ప్రాంతంలో రోజు కొన్ని వందల సంఖ్యలో జరుగుతున్నాయి. స్వాతంత్రం వచ్చి కంప్యూటర్ యుగంలోనికి వచ్చిన 78సంవత్సరాలు గడిచిన కూడా ఆనాటి నుండి నేటి వరకు కులాంతర, కులహంకార దాడులు, మర్డర్లు జరుగుతూనే ఉన్నాయి. వివరాల్లోకి వెళ్ళగా నిన్నటి రోజు తెలంగాణ లో కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా దహేగాం మండలం గొర్రె గ్రామంలో వివాహిత రాణి 23 సంవత్సరాలు రాణి ని శేఖర్ ప్రేమించి పెళ్లి చేసుకోవడం జరిగింది ,వారి తండ్రి కుటుంబ సభ్యులు ఆమెను విడిచిపెట్టి నువ్వు రావాలని పలుమార్లు చెప్పడం రాణి ని కూడా చంపేస్తామని బెదిరించడం జరిగింది .నిండు గర్భిణి అయిన కోడల్ని నరికి చంపిన మామ శేఖర్ తన అత్తమామలు చెన్నయ్య, అనూష బావమరిది కలిసి వంట చెరుకు తెచ్చేందుకు సమీప అటవీ ప్రాంతానికి వెళ్ళాడు శ్రావణి ఇంట్లో ఒంటరిగా ఉన్న ఆమెపై కక్షగట్టి అనువైన సమయం కోసం ఎదురుచూస్తున్న మామ కు ఇది చక్కటి అవకాశం అని ఒంటరిగా ఉన్న ఆమెపై గొడ్డలితో దాడి చేశారు. ఆమె ప్రాణభయంతో అరుస్తూ బయటకు పరుగులు తీసింది అయినా వెంబడించి మరి మెడపై నరికాడు స్థానికులు అక్కడికి చేరుకునేలోగా అక్కడి నుంచి పారిపోయాడు శ్రావణి అక్కడికక్కడే మృతి చెందింది. ఇంకెన్నాళ్లు ఏ కుల దుహంకార హత్యలు, అగ్రకులాల పైన అట్రాసిటీ కేసులు పనిచేయడం లేదా? వాటిని అమలు చేసినట్లయితే ఇటువంటి అహంకారమైన హత్యలు జరగవు కదా! మనమందరం మనుషులమే కదా! ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తక్షణమే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అప్రమత్తమై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# వరల్డ్ చాంపియన్‌షిప్ ఫైనల్‌లో తన్వికి నిరాశ..

## రజత పతకంతో సరి



స్పోర్ట్స్ న్యూస్, 19 అక్టోబర్ (కెరటం న్యూస్): బ్యాడ్మింటన్ యువ సంచలనం తన్వి శర్మ దిగ్గజ క్రీడాకారిణి సైనా నెహ్వాల్ రికార్డుకు దగ్గరగా వచ్చి ఆగిపోయింది. ఇప్పటివరకు వరల్డ్ జూనియర్ చాంపియన్‌షిప్‌లో స్వర్ణం గెలిచిన ఏకైక భారత ప్లేయర్ సైనా(2008) మాత్రమే. తన్వి ఆ ఘనతను పునరావృతం చేసేలా కనిపించింది. గువహతి వేదికగా జరుగుతున్న వరల్డ్ జూనియర్ చాంపియన్‌షిప్‌లో ఆమె సంచలన ప్రదర్శన చేసింది. వరల్డ్ టైటిల్ దిశగా సాగిన ఆమె ఫైనల్‌లో బోల్తా పడటంతో తన్వి ఆశలు ఆవిరయ్యాయి. అయినప్పటికీ రజతం పతకంతో మెరిసింది.

ఆదివారం జరిగిన గర్ల్స్ సింగిల్స్ టైటిల్ పోరులో తన్వి 7-15, 12-15 తేడాతో థాయిలాండ్‌కు చెందిన ఫీచిత్‌ప్రీచాసక్ చేతిలో ఓడిపోయింది. 2023లో జరిగిన ఏసియన్ అండర్-17 జూనియర్ చాంపియన్‌షిప్‌లో థాయి ప్లేయర్‌పై తన్వి పైచేయి సాధించింది. ఈ సారి అద్భుతం చేయలేకపోయింది. తొలి సెట్‌లో అసలు పోటీనే ఇవ్వలేదు. అయితే, రెండో సెట్‌లో మాత్రం పుంజుకుంది. ఆరంభంలో దూకుడుగా ఆడిన ఆమె భారీ లీడ్‌లో కొనసాగింది. కానీ, ఆధిక్యాన్ని కాపాడుకోలేకపోయింది. ప్రత్యర్థి పుంజుకోవడంతో తన్వి వెనకబడి మ్యాచ్‌ను సమర్పించుకుంది. జూనియర్ వరల్డ్ చాంపియన్‌షిప్‌లో సిల్వర్ మెడల్ సాధించిన ఐదో భారత షట్లర్ తన్వి. ఆమె కంటే ముందు అపర్ణ(1996), సైనా నెహ్వాల్(2006), సిరిల్ వర్మ(2015), శంకర్ ముత్తుసామి(2022) రజత పతకం గెలిచారు.

# అరుదైన ఘనత సాధించిన రోహిత్ శర్మ..

## సచిన్, విరాట్ జాబితాలో మాజీ కెప్టెన్..!



స్పోర్ట్స్ న్యూస్, 19 అక్టోబర్ (కెరటం న్యూస్): పెర్త్‌లో ఆస్ట్రేలియాతో జరుగుతున్న తొలి వన్డేలో టీమిండియా సీనియర్ ఆటగాడు రోహిత్ శర్మ అరుదైన ఘనత సాధించాడు. ఈ సిరీస్‌లో రోహిత్ కేవలం బ్యాట్స్‌మెన్‌గా మాత్రమే ఆడనున్నాడు. ఇటీవల టీమిండియా వన్డే జట్టు కెప్టెన్‌గానూ గిల్‌కు బాధ్యతలు అప్పగించిన విషయం తెలిసిందే. రోహిత్ చాలారోజుల తర్వాత మైదానంలో టీమిండియా జెర్సీలో కనిపించాడు. ఈ మ్యాచ్‌లో ఓపెనర్ వచ్చాడు. ఈ మ్యాచ్‌తో ప్రత్యేక జాబితాలో చేరాడు.

ఈ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా కెప్టెన్ మిచెల్ మార్ష్ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్నాడు. ఆల్ రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డి ఈ మ్యాచ్‌లో వన్డేల్లో అరంగేట్రం చేశాడు. ఆస్ట్రేలియా సైతం ఇద్దరికి కొత్తగా జట్టులో చోటు కల్పించింది. పెర్త్‌లో జరుగుతున్న తొలి మ్యాచ్‌లో భారత జట్టు ముగ్గురు ఫాస్ట్ బౌలర్లు, ముగ్గురు ఆల్ రౌండర్లకు చోటు కల్పించింది. భారత జట్టు వన్డేల్లో వరుసగా 16వ సారి టాస్ ఓడిపోయింది. ఈ ఫార్మాట్‌లో చివరిసారిగా భారత్ 2023 వన్డే ప్రపంచ కప్ సెమీఫైనల్‌లో న్యూజిలాండ్‌పై టాస్ గెలిచింది. ఈ మ్యాచ్‌లో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ అంతర్జాతీయ క్రికెట్‌లోకి తిరిగి వచ్చారు.

ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ తర్వాత మళ్లీ భారత జట్టు తరఫున వన్డేల్లో బరిలోకి దిగారు. రోహిత్, కోహ్లీ దాదాపు 224 రోజుల తర్వాత బ్లూడ్రెస్‌లో కనిపించారు. చాలా రోజుల తర్వాత మైదానంలోకి వచ్చిన రోహిత్ ఈ మ్యాచ్‌లో పెద్దగా ఆకట్టుకోలేకపోయాడు. కేవలం 16 నిమిషాల పాటు క్రీజులో ఉన్నారు. జోష్ హాజిల్‌వుడ్ బౌలింగ్‌లో రోహిత్ స్లిప్‌లో క్యాచ్ ఇచ్చి అవుట్ అయ్యాడు. 14 బంతుల్లో ఎనిమిది పరుగులు చేసి ఒక ఫోర్ చేసి పెవిలియన్‌కు చేరాడు. ఈ మ్యాచ్‌లో ప్లేయింగ్ ఎలెవన్‌లో చోటు సంపాదించడం ద్వారా అరుదైన ఘనత సాధించాడు. రోహిత్‌కు ఇది 500వ అంతర్జాతీయ మ్యాచ్. ఈ జాబితాలో ఐదో ఆటగాడిగా నిలిచాడు. ఇంతకు ముందు ఈ జాబితాలో సచిన్, విరాట్, మహేంద్ర సింగ్ ధోని, రాహుల్ ద్రవిడ్ మాత్రమే 500 కంటే ఎక్కువ మ్యాచులు ఆడిన ఆటగాళ్ల జాబితాలో ముందున్నారు.

# 'దేవర 2' కథలో భారీ ట్విస్ట్

## నార్త్ ఆడియన్స్ కోసం స్పెషల్ ప్లాన్!



మూవీ న్యూస్, 19 అక్టోబర్ (కెరటం న్యూస్): యంగ్ టైగర్ ఎన్టీఆర్ హీరోగా నటించిన "దేవర: పార్ట్ 1" సినిమా బాక్సాఫీస్ వద్ద దుమ్మురేపింది. థియేటర్లలో హిట్ అవడమే కాకుండా, ఓటీటీలో కూడా ఘన విజయాన్ని సాధించి ప్రేక్షకులను ఆకట్టుకుంది. రౌడీ లుక్‌లో, మాస్ యాక్షన్‌తో ఎన్టీఆర్ ఇచ్చిన పెర్ఫార్మెన్స్ అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంది. ఇప్పుడు అందరి దృష్టి "దేవర పార్ట్ 2" పైనే ఉంది.

ఇప్పటికే ఈ సినిమా ప్రీ ప్రొడక్షన్ పనులు దాదాపు పూర్తయ్యాయి. డిసెంబర్‌లో రెగ్యులర్ షూట్ స్టార్ట్ కానుంది. అయితే తాజా సమాచారం ప్రకారం, దర్శకుడు కొరటాల శివ ఈ సీక్వెల్ కథలో పలు ముఖ్యమైన మార్పులు చేశారట. ముఖ్యంగా నార్త్ ఇండియా ఆడియన్స్‌ను కూడా బాగా కనెక్ట్ చేసేలా కంటెంట్ డిజైన్ చేస్తున్నారని ఫిలింనగర్ టాక్. తెలిసిన వివరాల ప్రకారం, ఈసారి కథలో రాజకీయ యాక్షన్ డ్రామా తో పాటు భావోద్వేగానికి కూడా పెద్ద స్థానం కల్పించారు. దీంతో "దేవర 2"లో కొత్త యాంగిల్‌గా ఎన్టీఆర్ పాత్రకు మరింత పవర్‌ఫుల్ బ్యాక్‌స్టోరీ ఇవ్వాలని నిర్ణయించారట. అలాగే, సీక్వెల్‌లో మరో ప్రముఖ బాలీవుడ్ హీరోను తీసుకురావాలని టీమ్ ప్లాన్ చేస్తోందని సమాచారం. ఆ హీరోతో ఎన్టీఆర్ మధ్య కొన్ని సన్నివేశాలు ఉంటాయట. ఇక హీరోయిన్ విషయంలో కూడా చిన్న ట్విస్ట్ ఉందట. "దేవర 1"లో లవ్ ట్రాక్‌లో జాన్వీ కపూర్ కనువిందు చేసింది. కానీ "దేవర 2"లో కథ మలుపు తిరుగుతుందని, అందులో మరో హీరోయిన్ కీలక పాత్రలో కనిపిస్తుందని చెబుతున్నారు. ఈ కొత్త హీరోయిన్ ఎవరన్నది కూడా ఇంకా సస్పెన్స్‌గానే ఉంచారు.

సైఫ్ అలీ ఖాన్ ఈ ఫ్రాంచైజ్‌లో విలన్‌గా తనదైన శైలిలో నటించి మెప్పించారు. ఇప్పుడు రెండో పార్ట్‌లో ఆయన పాత్రకు మరింత డెప్త్ ఇవ్వనున్నారట. అలాగే శ్రీకాంత్, ప్రకాష్ రాజ్, అజయ్, మురళీ శర్మ వంటి నటులు కూడా కీలక పాత్రలో కనిపించబోతున్నారు. మ్యూజిక్ డిపార్ట్‌మెంట్‌లో అయితే అనిరుధ్ రవిచందర్ మళ్లీ మ్యాజిక్ చేయబోతున్నాడు. ఆయన అందించే బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ మరియు యాక్షన్ సన్నివేశాలు సినిమాకి ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయని మేకర్స్ నమ్ముతున్నారు. మొత్తానికి "దేవర: పార్ట్ 2" పై అంచనాలు ఆకాశాన్నంటుతున్నాయి. ఫ్యాన్స్ మాత్రమే కాకుండా, బాలీవుడ్ ప్రేక్షకులు కూడా ఈ సినిమా కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇక కొరటాల శివ-ఎన్టీఆర్ కాంబినేషన్ ఈసారి ఎలాంటి మాస్ ఫైర్ చూపిస్తుందో, ఈ సీక్వెల్ ఏ రేంజ్‌లో బ్లాక్‌బస్టర్ అవుతుందో చూడాలి.

# చిరంజీవి కోసం స్పెషల్ సింహాసనం..

## బండ్ల గణేష్ ట్వీట్ వైరల్



మూవీ న్యూస్, 19 అక్టోబర్ (కెరటం న్యూస్): టాలీవుడ్ నటుడు, నిర్మాత బండ్ల గణేష్ గురించి ఎంత చెప్పినా తక్కువే అవుతుంది. అతను ఏది చేసినా సంచలనమే అవుతుంది. ఈ మధ్యకాలంలో సోషల్ మీడియాలో బాగా యాక్టివ్ గా ఉంటున్న బండ్ల గణేష్, ఏదో ఒక వార్తతో హాట్ టాపిక్ అవుతున్నారు. ఇక బండ్ల గణేష్ ఎవరినైనా అభిమానించాడంటే, సదరు వ్యక్తిని దేవుడిలా భావిస్తాడు. పవన్ కళ్యాణ్ విషయంలో కూడా బండ్ల గణేష్ అభిమానాన్ని మనం చూడవచ్చు. అయితే తాజాగా మెగాస్టార్ చిరంజీవిపై కూడా తన ప్రేమను చూపించాడు బండ్ల గణేష్. చిరంజీవి కోసం ప్రత్యేకంగా ఓ కుర్చీ తయారు చేయించినట్లు తాజాగా పోస్ట్ పెట్టారు.

దీపావళి పండుగ నేపథ్యంలో బండ్ల గణేష్ ఇంట వేడుకలు చాలా గ్రాండ్ గా జరిగాయి. ఈ వేడుకలకు టాలీవుడ్ ప్రముఖులను ఆహ్వానించారు బండ్ల గణేష్. దీంతో మెగాస్టార్ చిరంజీవి, విక్టరీ వెంకటేష్, శ్రీకాంత్, సిద్దు జొన్నలగడ్డ, మౌళి లాంటి ప్రముఖ నటులు బండ్ల గణేష్ ఇంటికి వచ్చి, దీపావళి వేడుకల్లో పాల్గొన్నారు. అయితే మెగాస్టార్ చిరంజీవి వస్తాడని ముందే ప్లాన్ చేసుకున్న బండ్ల గణేష్... ఆయన కోసం ప్రత్యేకంగా కుర్చీ తయారు చేయించారు.

అందులోనే మెగాస్టార్ చిరంజీవిని కూర్చోబెట్టి, మర్యాదలు చేశారు. అయితే ఈ విషయంపై కాసేపటికి క్రితమే బండ్ల గణేష్ సోషల్ మీడియా వేదికగా పోస్ట్ పెట్టాడు. మా బాస్ చిరంజీవి మా ఇంటికి వస్తున్నారని, ఆయనపై ప్రేమతో ఈ సింహాసనం తయారు చేయించానని పోస్టులో రాసుకోవచ్చారు. అందులో చిరంజీవి కూర్చున్న క్షణం తన మనసు ఎంతో ఉప్పొంగిపోయింది అంటూ వ్యాఖ్యానించారు. దీంతో బండ్ల గణేష్ చేసిన పోస్ట్ వైరల్ గా మారింది.